## కళాశాల అధ్యక్షునికి ఘన సన్మానం

అగళి, జనవరి 29 ప్రభాతవార్త


అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

అగళి కెజిఎ గుప్తా కళాశాల, విద్యా సంస్థలకు నూతనంగా బి.గోవిందప్పను అధ్యక్షునిగా కమిటీ డైరెక్టర్లు ఇటీవల ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షున్ని కళాశాల కమిటీ కర్ణాటక రాష్ట్రం శిరా పట్టణంలో ఉన్న పూనం కాన్వెంట్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూనం కాన్వెంట్ చైర్మన్‌గా కూడా గోవిందప్ప వ్యవహరిస్తున్నారు. గోవిందప్పను పూలమాలలు, శాలువాతో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపికైన గోవిందప్ప ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. తమ గురువు దివంగత కెజిఎ గుప్తా అడుగు జాడల్లో నడుస్తామన్నారు. 1997 సంవత్సరంలో వారు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుగా ఉండి మారుమూలమైన అ గళిలో పూర్వ విద్యార్థులు, తన సొంత డబ్బులను ఖర్చు చేసి కళాశాలను, కాన్వెంట్ ఏర్పాటు చేశారని, అదే ఒరవడిని, అభివృద్ధిని కొనసాగిస్తామని గోవిందప్ప తెలిపారు. కళాశాలకు భవనాల నిర్మాణాలతోపాటు ఇతరాత్ర అభివృద్ధి, నూతన కర్సులను తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అందుకు తమ కమిటీ సభ్యులు నన్ను ప్రోత్సహిస్తున్నామని, వారు ఈ సన్మానానికి, వారిఅభిమానానికి ఎల్లప్పుడూకృతజ్ఞతగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, కోఆర్డినేటర్ శివప్ప, ఉపాధ్యక్షులు రవికుమార్, కృష్ణప్ప, డైరెక్టర్లు రంగనాథప్ప, అక్బర్ అలీఖాన్, ప్రిన్సిపాల్ రఘురామ్, శిర పట్టణ పత్రికా విలేకరి జైపాల్, తులసిరామ్, తదితరులు ఉన్నారు.

## వ్యాసరచన పోటీల్లో జిల్లా ఉత్తమ విద్యార్థికి సన్మానం

అగళి, జనవరి 29 ప్రభాతవార్త


వ్యాసరచన పోటీల్లో జిల్లా ఉత్తమ విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అగళి బిసి హాస్టల్‌లో ఉంటూ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాదేష్ నాయక్‌కు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా వ్యాసరచన పోటీల్లో జిల్లాలో ప్రథమ స్థానం పొందారు. జిల్లా కలెక్టర్ కూడా అవార్డును అందుకున్న విద్యార్థి మహదేష్‌నాయక్‌ను అగళి వెనుకబడిన బాలుర వసతి గృహంలో వార్డెన్ సికిందర్ బాషా సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మాదేష్ నాయక్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు మంది ప్రతిభ చూపాలన్నారు. విద్యార్థిని అభినందించారు.

## సమీక్షలో పాల్గొన్న జడ్పిటిసి

అగలి, జనవరి 29 ప్రభాతవార్త


ఎంపిడిఓతో చర్చిస్తున్న జడ్పిటిసి

అగళి జడ్పిటిసి ఉమేష్ వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఎంపిడిఓ యాదవేంద్ర నాయక్‌తో సమీక్ష నిర్వహించారు. మండల ప్రజా పరిషత్‌లో ఎన్ని నిధులు ఉన్నాయని, ఆ నిధులను వేటికి కేటాయిస్తారని ఎంపిడిఓను సంప్రదించగా 30 లక్షల వరకు డబ్బులు ఉన్నాయని వాటిని వివిధ అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నట్లు ఎంపిడిఓ, జడ్పిటిసికి వివరించారు. అనంతరం బిసి, ఓబిసి, వైద్య కాపు కార్పోరేషన్ రుణాల గురించి ఎంపిడిఓతో చర్చించారు. మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపిడిఓకు ఆదేశించారు.

## ఘనంగా టిడిపి సీనియర్ నాయకుడు రాజగోపాల్ జన్మదిన వేడుకలు

బ్రహ్మసముద్రం.జనవరి 29. ప్రభాతవార్త


కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

మండల కేంద్రంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆత్మీయులు టీడీపీ నాయకులు రాజగోపాల్ జన్మదిన వేడుకలు బుధవారం బ్రహ్మసముద్రం మండలం టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. టీడీపీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్లు, జెడ్పీటీసీ ప్రభావతి, క్లస్టర్ ఇంఛార్జి 1 అంకె ఓబులేసు, క్లస్టర్ ఇంఛార్జి 2 నాగరాజు, మాజీ సర్పంచ్ తిమ్మప్ప చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ చిత్తప్ప,మాజీ ఎంపీపీ రమచంద్రప్ప, మాజీ సర్పంచ్ రామచంద్రప్ప, రాష్ట్ర రైతు కార్యదర్శి కురు గౌడ, బీటిపి వైస్ చైర్మన్ శుభన్, మాజీ సర్పంచ్ హనుమంతప్ప, మాజి ఎంపిటిసి లింగన్న, బూత్ కమిటి ఏజెంట్ ఎస్ కుమార్, మాజీ మార్కెట్ డైరెక్ట్ నాగిరెడ్డి, పిల్లలపల్లి సీనియర్ నాయకులు లక్ష్మీపతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురు మల్లి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవిందు, సర్పంచ్ వనిత మల్లికార్జున, కొడిపల్లి బసవరాజు, మాజీ ఎంపీటీసీ చన్నామల్ల, మాజీ ఉపసర్పంచ్ పరమేష్,రైతు సంఘం మండల అధ్యక్షుడు గౌడప్పా, మాజి ఎంపిటిసి కేంచప్ప, డీలర్ వెంకటేష్ లు, సిరియన్న, ఆయకట్టు చైర్మన్ పరమేష్, డీలర్ కృష్ణ, మాజి సర్పంచ్ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, గ్రామ కార్యదర్శి షఫీ, డీలర్ నాగభూషణం, వార్డ్ మెంబర్ వరలక్ష్మి శివ, ఐటీడీపి విలేజ్ చాంపియన్ బజ్జన్న గౌడ, ఐటిడిపి మండల కో ఆర్డినేటర్ ఏం లోకేష్, టిడిపి నాయకులు నాగభూషణ,వడ్డే రామాంజి, వడ్డే రమేష్, ఎం కృష్ణయ్య, ఎం వన్నూరు స్వామి, ఆయకట్టు ఉప సర్పంచ్ పెన్నప్పా, మారెన్న, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, టిడిపి బూత్ కమిటి ఏజెంట్లు, మాజీ ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు ,మాజి ఎంపీపీ లు, టిడిపి సీనియర్ నాయకులు, బ్రహ్మసముద్రం మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మంజువాణి

గుడిబండ జనవరి 29 ప్రభాతవార్త:


ప్రభుత్వాసుపత్రిని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి ఆరా తీశారు. అలాగే రికార్డులను పరిశీలించి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీఐ రమణమ్మపై వెంటనే చర్యలు తీసుకోండి

-ఆర్టీసీ డిపో అధికారులకు విన్నవించిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త


డిపో అధికారికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతూ అవమానకరంగా మాట్లాడుతున్న డిపో ఎస్టీఐ రమణమ్మపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు హెచ్.డి.దాసు, కార్యదర్శి ఎం.ఎస్.వాసులు కోరారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం వారు ఈ మేరకు డిపో అధికారులకు వినతిపత్రం అందించారు. డిపోలో ఉద్యోగుల ఇచ్చిన పిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారని అయితే ఎస్టీఐపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5,6 తేదీల్లో ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిపో వద్ద నిరసన కార్యక్రమాలు, 12, 13 లేదీల్లో నిరాహార దీక్షలు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## తాగునీరు, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన చాబాల టీడీపీ నాయకులు


ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు టీడీపీ నాయకులు విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిను కలిసిన గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి, టీడీపీ నాయకులు వశికేరి రమేష్ తదితరులు ఈ మేరకు వివిధ సమస్యలను తెలియజేసే వినతిపత్రాన్ని మంత్రికు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపై పారుతోందని, ఎస్సీ కాలనీలో వర్షాలు కురిసిన సమయంలో నడవడానికి వీలులేని పరిస్థితులు నెలకొంటాయన్నారు. తాగునీటి, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కె.లింగమూర్తి, నాయకులు కె.మహేష్, కె.వనుర్జున, దాసరి రామాంజినేయులు, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తత్రకల్లు లక్ష్మినరసింహస్వామి ఆలయంలో గోపూజ

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త


ఆలయంలో గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం తత్రకల్లు గ్రామంలోని లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పుష్యమాసం అమావాస్య బుధవారం గోపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, అష్టోత్తర శత నామావళి పూజ, ఆకు, తులసి పూజలు, గీతాపారాయణం అనంతరం గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, లత్తవరం ఉమామహేశ్వర ఆశ్రమం మహేష్‌స్వామి, కమలపాడు నిత్యానంద స్వామి, కొక్కరచేడు మాతాజీ పాల్గొని భక్తులకు ఆధ్యాత్మిక సందేశమిచ్చారు. మధ్యాన్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగగా సాయంత్రం లక్ష్మినరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల నడుమ గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు, ఈకేవైసీను త్వరగా పూర్తి చేయండి

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త

ఈ-పంట నమోదు, ఈకేవైసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ ఆదేశించారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో ఈ-పంట నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ పప్పుశెనగ, కంది పంటల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించి ఫామ్-1, ఫామ్-2 కాపీలను నిర్దిష్ట సమయంలో కార్యాలయంలో సమర్పించాలన్నారు. పీఎం కిసాన్ పథకంలో కొత్తగా నమోదు చేసుకున్న రైతుల పూర్తి వివరాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఈఓ భరత్, రైతు సేవా కేంద్రా సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీను వీడి టీడీపీలో చేరిన ముస్లీం మైనార్టీలు

- కండువాలుకప్పి ఆహ్వానించిన టీడీపీ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త


పార్టీలో చేరిన వారితో టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ పట్టణంలో వైఎస్సార్‌సీపీకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పలువురు ముస్లీం మైనార్టీల నాయకులు వైఎస్సార్‌సీపీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లో బుధవారం టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన హోతూరు బొరుగుల భాషా, హోతూరు సద్దామ్, జి.ఎం.ఎస్.షాకీర్, బొజ్జల్లి యూసూఫ్, పామిడి సలీం (మండల కో ఆప్షన్ సభ్యుడు), పామిడి తయ్యూబ్, పామిడి నిజాం, ముల్లా యుసూఫ్, పామిడి నూర్, మద్దికెర అన్వర్‌భాషాలకు ఆయన పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పట్టణంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేస్తున్న కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పయ్యావుల సోదరుల నాయకత్వంలో ఉరవకొండ పట్టణం, మైనార్టీలు అభివృద్ధి చెందుతారన్న నమ్మకం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు కె.ఖలంధర్, జండా రహంతుల్లా, మెకానిక్ రహిమాన్, జియో అనీల్, కళ్యాణదుర్గం ఆశీమ్, వార్డు సభ్యుడు పాటిల్ నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు.

- జనవరి 31 శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం

-ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు

డి.హీరేహాళ్,జనవరి 29 ప్రభాతవార్త:


మాట్లాడుతున్న ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు

జనవరి 31వ తేదీన శ్రీ వాసరవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశప్ప(నాగల్లిరాజు) కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఉన్న శ్రీ శివలింగ తాత మఠంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పాణ దినోత్సవం ప్రతి ఏటా మాఘ శుద్ధ విధియ నాడు నిర్వహించడం ఆర్యవైశ్యుల సాంప్రదాయమని, ఈ సందర్భంలో ఎన్నికల ముందు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువగల రథసారథి ప్రస్తుత మంత్రి లోకేష్ డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌ను కోరగా ఆనాడు కూటమి ప్రభుత్వం విడుదల చేసినటువంటి మేనిఫెస్టో నందు ఈ అంశాన్ని పొందుపరచడం జరిగినది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించేందుకు జీఓ నెంబర్ 181ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఘన సన్మానం

గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త


శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషను బుధవారం మున్సిపల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆయన గణతంత్ర దినోత్సవం రోజున ప్రశంసా పత్రాన్ని అందుకున్న నేపథ్యంలో గుత్తిఆర్ఎస్ పారిశుద్ధ్య, పర్యావరణ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## బైకు అదుపుతప్పి యువకుడు మృతి

గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త


యువకుడు మృతి చెందిన దృశ్యం

గుత్తి - అంకోల 63వ జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. టి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పవన్‌కళ్యాణ్, కుమార్ ఇరువురు గుంతకల్లు నుండి గుత్తికి వస్తుండగా రజాపురం సమీపంలో వాహనం అదుపుతప్పింది. ఈ సంఘటనలో పవన్‌కళ్యాణ్ (23) సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. గాయపడిన కుమార్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆకాశంలో అద్భుతం.. సర్పాకృతిలో సూర్య దర్శనం.

రాయదుర్గం, జనవరి 29 ప్రభాతవార్త:


ఆకాశంలో సర్పాకృతిలో ఉన్న సూర్య భగవానుడు

చోళంగి అమావాస్య పురస్కరించుకుని 144ఏళ్ళ కొక సారి వచ్చే కుంభమేళ సందర్భంగా ఆకాశంలో అద్భుతమైన దృశ్యం కనిపించింది. అనంతపురం జిల్లా రాయదుర్గంలో తెల్లవారుజామున సూర్యుడు ఉదయిస్తూ సర్పాకృతిలో దర్శనమిచ్చాడు. ఈ వింత అపరూప దృశ్యాన్ని ఆశ్చర్యంగా ప్రజలు వీక్షించారు. మంగళవారం బహుళ అంగారాక చతుర్థి విశేషముండటం బుధవారం అమావాస్య ఉండటంతో సర్పాకార సూర్యదర్శన దృశ్యం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది దేనికి సంకేతమోనని ప్రజలు భయాందోళన చెందే పరిస్థితులు నెలకొన్నాయి. అయితే పండితులు ప్రఖ్యాత స్వామిజీలు మాత్రం భారతదేశంలోని ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గంలో అంతరిక్షంలో సూర్యుడు ప్రత్యేకంగా గోచరించడం ఒక అద్భుతమైన ప్రతరూప దృశ్యమని పేర్కొంటున్నారు. పుష్య మాసంలో కృష్ణ అంగారక చతుర్థి అనంతరం వచ్చే అమావాస్య రోజున సూర్యుడు సర్పహాకారంలలో గోచరించడం అపరూపమైన ఘట్టమని రామ్మూర్తి స్వామీజీ పేర్కొన్నారు. మహా కుంభమేళ యాగంలో భాగంగా అఘోరాలు చేసిన పూజలు స్నానాలు మహా అద్భుతమైన కార్యరూపంగా దాల్చి సూర్యడు తన తేజవంతమైన కాంతిని బుధవారం సర్పాకృతి నుండి అంతరిక్షమయినట్లు తెలిపారు.

## సమన్వయంతో, సానుకూల దృక్పథముతో ముందుకు వెళ్లాలి.. ఎంపీడీవో సాయి మనోహర్.

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సాయి మనోహర్

విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో సానుకూల దృక్పథముతో ముందుకు వెళ్లినప్పుడే విజయం చేకూరుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో 11 అంశాలపై ఆయన మాట్లాడుతూ మన ధర్మవరం మనందరి ధర్మవరం థీమ్ తో అందరూ విధులు నిర్వహించాలని తెలిపారు. ఎండాకాలంలో గ్రామాల్లో నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీటి ఎద్దడి వాటి నివారణ పై చర్చలు, అడవులకు నిప్పు, దొంగతనములు వాటి నివారణ, తదితర విషయాలపై చర్చించడం జరిగింది. సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు అభివృద్ధి రూపు కల్పనకు సభ్యులు సలహా సూచనలు పాటిస్తూ వాటిని అమలుపరిచే విధంగా వ్యవహరించాలన్నారు మోడల్ మండలముగా మన కార్యాలయంలో రాజ్యాంగ శీర్షికని కూడా ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామీణ ఎస్ ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాలు, చట్టపరంగా నడుచుకోవాల్సిన అంశాలను ఆయన వివరించారు. మండలంలో జీవన ధార అనే కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ ద్వారా వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చూసుకోవడం, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు తర్వాత సెల్ఫోన్ ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఎంపీపీ రమాదేవి, గ్రామీణ ఎస్ ఐ,శ్రీనివాసులు, డాక్టర్ పుష్పలత, పంచాయతీ సర్పంచులు, కార్యాలయ అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిబంధనలతో కందుల రైతులు సమమతమవుతుంటే పట్టించుకోరా..?!

-పంటను రైతులు అమ్ముకున్న తరువాత కొనగోళ్లు ప్రారంభిస్తే ప్రయోజనమేముంది-కోరంలేక ఎంపీటీసీ రాకకోసం పడిగాపులతో ఆలస్యంగా ప్రారంభమైన మండల సర్వసభ్య సమావేశం

ఉరవకొండ, జనవరి 29 ప్రభుతవార్త


మండల వ్యవసాయాధికారి జి.శుభకర్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ ఎం.నరసింహులు

ఉరవకొండలో మార్క్‌ఫెడ్ ఈనెల 23వ తేదీన ప్రారంభించిన కందుల కొనగోలు కేంద్రంలో వారం రోజులు కావస్తున్నా ఇప్పటివరకు రైతుల నుండి ఒక్క గింజ కూడా కొనగోలు చేయలేదని లేనిపోని నిబంధనలతో రైతులు సతమతమవుతున్నా వాటిని ఎందుకు సడలించడంలేదని ఎంపీపీ ఎం.నరసింహులు వాపోయారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ఎం.నరసింహులు అధ్యక్షతన ఎంపీడీఓ బి.వి.రవికుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం ఉదయం 10.30 గంటలకే ప్రారంభం కావాల్సి ఉండగా ఎంపీటీలు రాకపోవడంతో వారికి పదే పదే ఫోన్లు చేసి రప్పించుకొని కోరం ఏర్పడిన తరువాత 12 గంటల ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది. సమావేశంలో మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ వ్యవసాయశాఖ ప్రగతి వివరాలను వివరిస్తుండగా కలుగజేసుకున్న ఎంపీపీ ఎం.నరసింహులు కందుల కొనగోళ్లు ఇంకెప్పుడు ప్రారంభిస్తారని ఇప్పటికే 80శాతంకు పైగా రైతులు పంటను కర్నాటకకు తీసుకెళ్లి అమ్ముకున్నారని వాపోయారు. ప్రభుత్వం పంటకు మద్దతు ధర ప్రకటించి కొనగోలు ప్రారంభించి చేతులు దులుపుకుందితప్ప కొనగోళ్లను మాత్రం ప్రారంభించలేదని విమరి ్శంచారు. దీంతో ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ కందుల కొనగోళ్లతో తమశాఖకు సంబంధంలేదని మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఉరవకొండ పీఏసీఎస్ ద్వారా కొనగోలు కేంద్రం ప్రారంభమైందని మంగళవారం 300 క్వింటాళ్లు సేకరించామని పీఏసీఎస్ అధికారులు చెప్పారని వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య ప్రగతి నివేదికను వివరిస్తుండగా ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత అభ్యంతరం తెలిపారు. ప్రజా ప్రతినిధుల మాటంటే విలువ లేకుండా పోయిందని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును శుభ్రం చేయించాలని పదే పదే కోరినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కలుషిత నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బందికి పట్టడంలేదన్నారు. నీళ్ల సక్రమంగా సరఫరా కావడంలేదని ప్రభుత్వ కార్యక్రమాలకు తమను ఆహ్వానించడంలేదని వాపోయారు. ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్ మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం పక్కనే తాగునీటి పైప్‌లైన్ లీకేజీ ఏర్పడి మురికినీరు కలుషితమవుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. మండల సమావేశం దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కారం కావడంలేదని వివిధ శాఖల ప్రగతి నివేదికలు సభ్యులందరికీ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఈఓఆర్‌డీ సతీష్‌కుమార్, మండల ఇంజనీర్ రవీంద్ర, హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ, ఆర్అండ్‌బీ ఏఈ కావ్య, పి.కౌకుంట్ల, రాకెట్ల పీహెచ్‌సీల వైద్యులు డాక్టర్ అనికేత్, డాక్టర్ వెంకటేష్‌నాయక్, ఉపాధిహామీ ఏపీఓ విమల, పశు వైద్యురాలు శ్రీవిద్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజమ్మ, తిరుపాల్‌బాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి టెక్స్‌టైల్స్ గోడౌన్ లో అగ్నిప్రమాదం

అమరాపురం జనవరి 29 ప్రభాతవార్త


అగ్ని ప్రమాద దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు బుధ వారం రాత్రి శ్రీదేవి టెక్స్టైల్స్ వారికి సంబంధించిన గోడన్ నందు అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన జరిగింది. అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆ ప్రాంతంలో చుట్టుపక్కల ఉన్న ఇండ్ల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అయినారు .ఈ విషయం తెలుసుకున్న ఎస్సై ఇషాక్ భాషా, ఏఎస్ఐలు రామాంజనేయులు ,రమణ, తమ సిబ్బందితో సంఘటన స్థలానికి విచ్చేసే అగ్నిప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. తక్షణం మడకశిర ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించి ఫైర్ ఇంజన్ ద్వారా ఫైర్ సిబ్బంది అగ్నిని అదుపు చేశారు. గోడన్ నందు వ్యర్థ వస్తువులు చీరలకు వేసిన కవర్లు ఇతర సామగ్రి వేసి ఉన్నట్లు శ్రీదేవి టెక్స్టైల్స్ యజమాని తెలిపినట్లు అధికారులు తెలిపారు. అయితే ఇది ఏ విధంగా జరిగింది అనేది తెలియాల్సి ఉంది. అదేవిధంగా సంఘటన స్థలానికి విఆర్ఓ లక్ష్మీదేవి విచ్చేసి పరిస్థితులను ఆరా తీశారు. పూర్తి సమాచారం యజమాని ద్వారా తెలియాల్సి ఉంది.

## ఆశా వర్కర్‌ని పరామర్శించిన రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్..

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త


బాధితురాలని పరామర్శిస్తున్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్

మండల పరిధిలోని ముచ్చురామి గ్రామంలో సోమవారం ఆశా వర్కర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ బాధితురాలు శివగామి లక్ష్మీదేవి ని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన ఉప్పర పెద్ద పక్కిరప్పను కఠినంగా శిక్షించాలని ధర్మవరం అడిషనల్ ఎస్పీ హేమంత్ కుమార్ ను ఆయన కోరారు. ఈ ఘటనపై స్పందించిన అడిషనల్ ఎస్పీ హేమంత్ కుమార్ ఘటనకు పాల్పడిన వారిపై విచారణ చేసి సాధ్యమైనంత త్వరగా నిందితుడుని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణంరెడ్డి పల్లి కాటమయ్య తో పాటు రాప్తాడు కురుబ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బిల్లే నరేంద్ర శ్రీ సత్య సాయి జిల్లా కురుబ సంఘం యూత్ అధ్యక్షుడు పామల రాజశేఖర్ తుంపిరి రాగే పరుశురాం రామగిరి మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు బిల్లే గంగాధర్ కుర్మా పవన్ కుమార్ రాష్ట్ర కురుబ సంఘం సలహాదారులు వసికేరి శివ కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గొడవలకు దూరంగా ఉండండి...!

సైబర్ క్రైమ్ పై గ్రామస్తులకు అవగాహన కలిగిస్తున్న పోలీసులు

ధర్మవరం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త


సైబర్ క్రైమ్ పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గొడవలకు దూరంగా ఉండాలని సమస్య ఏదైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పోతుకుంట గ్రామ ప్రజలకు గ్రామీణ పోలీసులు తెలియజేశారు. బుధవారం గ్రామంలో ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో గొడవలకు, పేకాటకు, దూరంగా ఉంటూ మద్యానికి బానిస కాకుండా ఉండాలని సైబర్ క్రైమ్ పైన అవగాహన పెంచుకోవాలని మహిళలపై జరుగుతున్న దాడులు, సంఘటనలు నేరాలపై పోతుకుంట గ్రామ ప్రజలకు గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు అవగాహన కల్పించడం జరిగింది.

## నర్సాంబూదిలో పొలం పిలుస్తోంది



రైతులకు వివరిస్తున్న ఏఓ శేఖర్ నాయక్

**అగళి, జనవరి 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సాంబూది, రావుడి రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం హెచ్‌డి హళ్లి పి.బ్యాడిగెర గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రైతు రబి, సాగు చేసిన పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా ఆధునిక యాంత్రీకరణ పథకంలో భాగంగా డ్రోన్ పరికరాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 80 శాతం సబ్సిడితో కష్టం హైరింగ్ సెంటర్ గ్రూపు ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రోన్ పూర్తి ధర 10 లక్షలు కాగా ప్రభుత్వం 8 లక్షల సబ్సిడిని అందజేస్తుందని తెలిపారు. రైతు వాటా కింద 2 లక్షలను చెల్లించాలని తెలిపారు. ఈడ్రోన్‌ను పిహెచ్‌సి గ్రూపుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా పంటలకు సోకే చీడ పురుగుల నివారణకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతులకు వచ్చే ఎరువులు, విత్తనాలు, మందులు, పరికరాల విషయమై ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. రైతుల ద్వారా ప్రభుత్వం రాగులను కొనుగోలు చేస్తుందన్నారు. క్వింటాల్ రాగి 4,290 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసే సమయంలో రైతులకు ఖాళీ బస్తాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే కాకుండా రవాణా ఖర్చులు లేకుండా ప్రభుత్వం నేరుగా రైతుల ద్వారానే రాగులను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అధికారి శివకుమార్, ఎంపిఈఓ ప్రశాంత్, కొమరేపల్లి సర్పంచు సుజాత, రామన్న, ఎంపిటిసి లింగమ్మ, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ అధికారి గ్రౌండ్ ట్రూతింగ్ వర్క్ పరిశీలన

**రామగిరి, జనవరి 29 ప్రభాతవార్త**



గ్రౌండ్ ట్రూతింగ్ వర్క్సను పరిశీలిస్తున్న

రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ధర్మవరం పైలట్‌రీ సర్వే విలేజ్ పేరూరుగ్రామం రామగిరి మండలంలో రీ సర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ వర్క్ను పరిశీలించారు. రీ సర్వేలో తీసుకోవాల్సిన సూచనలు, ఎటువంటి పొరపాట్లు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రజలు అందుబాటులో ఉండి తమ కోసం ఏర్పాటు చేసిన రీ సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు తమ భూమి సమస్యలను పరిష్కారం చేసుకోవడానికి ఇది ఒక మంచి అవకాశ వేదిక అని గుర్తు చేశారు.

## రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్

**రామగిరి, జనవరి 29 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్

రామగిరి మండలం కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ రికార్డు గది, మండల రిజిస్ట్రలను తనికీ చేసిన రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. పనిలో ఎలాంటి ఆలస్యం వహించ రాదని ప్రజల సమస్యలు పరిష్కారమే ద్యేయంగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించడమైంది.

## 31న మండల సర్వ సభ్య సమావేశం

**అగళి, జనవరి 29 ప్రభాతవార్త**

ఈ నెల 31వ తేదిన మూడు నెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాన్ని 31వ తేది నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యాదవేంద్ర తెలిపారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు గురించి జడ్పిటిసి ఉమేష్, ఎంపిడిఓను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వ సభ్య సమావేశానికి అన్ని శశాకల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎంపిడిఓకు జడ్పిటిసి తెలిపారు.

## నేటి నుండి శ్రీ కెంచమాంబ దేవి ఉత్సవాలు ప్రారంభం

**అమరాపురం జనవరి 29 ప్రభాతవార్త**



కెంచమాంబదేవి మూర్తులు దృశ్యం

మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద యాత్ర ఉత్సవాలను నేటి నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు నూతన విగ్రహ ప్రతిష్టాపన, విమాన గోపురం ,ధ్వజస్తంభం ,కుంబాభిషేకం కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కెంచమాంబ సేవాసమితి సభ్యులు సిద్దేశ్వర గౌడ్ ,గోవర్ధన్, మూర్థణ్ణప్ప, వీరలింగప్ప, చంద్రశేఖర్ గౌడ్,ప్రకాష్, జి కుమార్ ,వీరలింగప్ప, హనుమంతరాయప్ప లు తెలిపారు. గురువారం గంగాపూజ, గణపతిపూజ,వాస్తుహోమం, మహామంగళహారతి, 31న శ్రీ కెంచమాంబదేవి, ప్రాణ ప్రతిష్టాపన, ధ్వజస్తంభం, మృత్యుంజయ హోమం,నవగ్రహహోమం తదితర పూజా కార్యక్రమాలు, ఫిబ్రవరి 1న శ్రీ తిమ్మప్ప స్వామి, శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు హారతి ఉత్సవాలు,2న బండి అలంకార పూజ,3న జలది ఉత్సవాలు,4న దేవతామూర్తుల ఊరేగింపు,5న కెంచమాంబ దేవి, బండి ఉత్సవంలో 101 ఎడ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఈ నెల 31 లోపు డిడిఓ లాగిన్ లో తప్పులు సరి చేసుకోండి

**కొత్తచెరువు జనవరి 29 ప్రభాతవార్త**

పాఠశాల విద్య ఆదేశాలు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా లోనీ మండల విద్యాశాఖ అధికారులకు మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల్లో భాగంగా ప్రతి ఉపాధ్యాయుని యొక్క టీచర్ ఇన్ఫర్మేషన్ ప్రొఫైల్ నీమ్స్ లాగిన్ నందు అప్డేట్ చేయమని డీఈవో జీ కృష్ణప్ప ఒకప్రకటనలో తెలిపారు ఇప్పటికే జిల్లాలో ప్రతి ఉపాధ్యాయుడు వారి వ్యక్తిగత లాగిన్ నందు టీచర్ ప్రొఫైల్ అప్లోడ్ చేయడం జరిగింది ఈ క్రమంలో ఎవరైనా ఉపాధ్యాయుల వారి యొక్క వ్యక్తిగత లాగిన్ నందు తప్పుగా నమోదు చేసుకున్న ఎడల జనవరి 31వ తేదీ లోపు డిడిఓ లాగిన్ లో తప్పులు సరి చేసుకొనుటకు అవకాశం ఇవ్వడం జరిగింది ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు వినియోగించుకొని తప్పుగా నమోదు చేసుకున్న ఉపాధ్యాయులు వారియొక్క వివరాలు సరి చేసుకోవాలని కోరారు అలాగే టిఐఎస్ ను ఇప్పటివరకు పూర్తి చేయలే ఉపాధ్యాయులు వెంటనే పూర్తి చేయాలని లేని ఎడల బదిలీలు ప్రమోషన్లలో జరుగుతప్పులకు మీరే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

## అధికారులు హాజరుకాని సమావేశం ఎందుకు?

### ప్రజా సమస్యలపై గళం విప్పిన సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం జనవరి 29 ప్రభాతవార్త**

అమరాపురం మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన ఎంపీడీవో రామారావు సమక్షంలో మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఈఓఆర్‌డి నాగముని, పరిపాలన అధికారి ఆరాధ్య, ఆర్ ఐ విన్సెంట్ పాల్ విద్యుత్ ఏఈ సిద్దేశ్వర, పీవో జగదీష్, ఏపీఎం ముత్యాలప్ప, ఎంఈఓ వెంకటరమణ నాయక్, డాక్టర్లు భార్గవ్ ,అంబరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు హనుమంత రాయప్ప, కెంచప్ప, కోఆప్షన్ మెంబర్ రసూల్ బాషా, నాగభూషణ్ లు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో సమావేశం నందు మండల స్థాయి అధికారులు రాని సమావేశం ఎందుకని ప్రశ్నించారు. నెల రోజుల లోపు పూర్తిస్థాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో రామారావు సభలో వివరించారు. అనంతరం వ్యవసాయ శాఖ తరపున శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమంపై వివరించడంతోపాటు రభీసీజన్లో పంటలకు ఇన్సూరెన్స్ మరియు ఈ క్రాప్ బుకింగ్ తదితర కార్యక్రమాలపై వివరించారు. ఉపాధి హామీ పథకంపై ఏపీఓ జగదీష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీకి 25 ఫారం పండ్లను మంజూరు చేసినట్లు దీని ద్వారా భూగర్భ జలమట్టం పెరగడానికి అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హార్టికల్చర్ 400 ఎకరాల్లు మరియు మొక్కల పెంపకం నకు 267 ఎకరాలను ఎంపిక చేసినట్లు ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో మొక్కల పెంపకం నకు గుంతలు తీసినట్లు త్వరలోనే వారు మెక్కలు పెట్టుకుంటే ప్రభుత్వం నుండి అందే రాయితీ అందుతుందన్నారు. వెలుగు శాఖ తరపున ఏపీఎం ముత్యాలప్ప మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంఘాలకు అందిస్తున్న రుణాలతో పాటు టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ వంటి శిక్షణ పై వివరించారు. వీరాపురం నందు మహిళా సంఘాలలో డబ్బులు స్వహా అయినట్లు దీనిపై వివరణ ఇవ్వాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన విచారణను చేపట్టినట్లు ప్రస్తుతం పిడి కలెక్టర్ స్థాయిలో నివేదిక ఉన్నట్లు ఏపీఎం వివరించారు. దీనిలో బ్యాంక్ అధికారుల ప్రమేమున్నట్లు సభ్యులు ఏపీఎం దృష్టికి తీసుకుని వచ్చారు. విద్యుత్ శాఖ తరపున ఈ సిద్దేశ్వర మాట్లాడుతూ మండల పరిధిలో శివరం సబ్ స్టేషన్ను త్వరలో ప్రారంభించి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ ప్రజలకు బీసీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం విడుదల చేసినట్లు అయితే రికార్డులు అందించే ముఖ్యమైన అధికారి లేకపోవడం పట్ల లబ్ధిదారులకు ఇబ్బంది అని సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సభ్యులు వివరించారు.మండల విద్యాశాఖ తరపున ఎంఈఓ వెంకటరమణ నాయక్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి నారాయణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి పాఠశాల యందు కూడా నెలకు ఒక రోజు పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి యొక్క ప్రగతిని పరిశీలించే విధంగా కృషి చేయాలని ఎంఈఓకు తెలిపారు. దీన్ని పూర్తిస్థాయిలో కాకుండా కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించడానికి కృషి చేస్తానని ఎంఈఓ భరోసా ఇచ్చారు.

## మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి- ఏవో రమాదేవి

**తాడిమర్రి జనవరి 29 (ప్రభాతవార్త)**

మొక్కజొన్న పంట దశలో ఉన్నప్పుడు కత్తెర పురుగు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఏవో రమాదేవి రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని నార్శింపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా మొక్కజొన్న పంటను సందర్శించి పంటల సమగ్ర సస్యరక్షణ చర్యలను గురించిరైతులకు వివరించారు. ముఖ్యంగా మొక్క జొన్న పంటలో వివిధ పంట దశలలో పంటను ఆశించి నష్టం కలిగించే కత్తెర పురుగు యొక్క దశను బట్టి తీసుకొనవలసిన సస్యరక్షణ చర్యల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. మొదట్లో పురుగు ఉనికిని తెలుసుకోడానికి ఎకరమునకు 45 విషపు ఎరలను (pheromone traps) అమర్చుకుని తద్వారా ఉదృతిని బట్టి థయోడికార్బ్ 1 గ్రా లీటరు నీటికి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 60 లేదా కొరాజెన్ 60 ఎకరమునకు పిచికారి చేసు కోవాలని పురుగు ఉదృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఒకకేజీ తవుడులో 250 గ్రాములు బెల్లం కలిపి అందులో 150 గ్రా థయోడికార్బ్ పురుగు ముందు కలిపిన తర్వాత ఈ మిశ్రమాన్ని గోలి సైజులో ఉండలుగా చేసి సాయంత్రం వేళల్లో పొలంలో వేసినట్లయితే, ఈ విషపు ఎరల ద్వారా కత్తెర పురుగును నివారించవచ్చునని తెలిపారు. అదే విధంగా మొక్కజొన్న పంటలో సూక్ష్మ పోషకాల లోపాలను కూడా గమనించి, తగు చర్యలను తీసుకొని తద్వారా దిగుబడి మీద ప్రభావం లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. అంతే కాకుండా ఖరీఫ్ 2024 సీజన్ ను కంది సాగు చేసి పంట నమోదు చేయించుకున్న రైతులు మద్దతు ధర క్వింటాలు 7550రూతో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నందున దీని కొరకు మొదటగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో ఆధార్ కార్డు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఓబుళమ్మ, నార్శింపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అప్పులబాధ తాళలేక ఆటో డ్రైవర్ ఆత్మహత్య

### -స్వగ్రామం ఆమిద్యాలలో ఇంట్లో ఉరివేస్తున్న వైనం

### -మాకిక దిక్కెవరని బోరున విలపిస్తున్న కుటుంబం

**ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న బోయ రామాంజినేయులు

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బోయ రామాంజినేయులు (45) అప్పులబాధ తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... ఆటోనం నడుపుకొంటూ జీవనం సాగిస్తున్న రామాంజినేయులు జీవనోపాధి, పిల్లల చదువులు ఇతరత్రా అవసరాలకు తెలిసినవారి నుండి లక్షలాది రూపాయలు అప్పులు చేశాడని సమాచారం. అప్పులు ఎలా తీర్చాలని నిత్యం మదనపడే వాడని ఇటీవలి గుండెపోటు రాగ స్టంట్లు కూడా వేశారని



విలపిస్తున్న మృతుని కుటుంబ సభ్యులు

కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం ఇంట్లోనే ఉరి వేసుకోగా గమనించి కొన ఊపిరితోవున్న అతన్ని కుటుంబ సభ్యులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య లత, ఇద్దరు కొడుకులు అజయ్, కార్తీక్ ఉన్నారు. మృతుని భార్య లత ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి శవ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి పట్టా ఇవ్వాల్సిందే

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

**పుట్టపర్తి టౌన్ జనవరి 29 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఆవుల శేఖర్

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబానికి గ్రామాల్లో మూడు సెంట్లు,పట్టణాలలో రెండు సెంట్లు ఇవ్వాల్సిందేనని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు.బుధవారం సాయిఅరామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల శేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల ఇల్లు ఇచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి 5 ఎకరాలు భూమి ఉన్న ఇంటి స్థలం మంజూరు చేసేవాడని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు 5 ఎకరాలు కంటే ఎక్కువ ఉంటే ఇంటి స్థలానికి మంజూరు చేయడానికి అనర్హుడన్నారు. గత ప్రభుత్వంలో 20 సంవత్సరాలు పైన అనుభవములో ఉన్న భూమి జగన్మోహన్ రెడ్డి రైతులకు సర్వహక్కులు కల్పించారని, కూటమి ప్రభుత్వంలో దానిని ఎటూ తేల్చకుండా రైతులను అయోమయం పరిస్థితిలో పడేసిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉద్యమాల ఫలితంగా పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. పుట్టపర్తి సమీపంలో రైల్వే స్టేషన్ వెనుక భాగంలో భూ పోరాటం చేయగా అందులో దాదాపు రెండు లక్షల దరఖాస్తులు వచ్చాయని, అందులో 60 వేలు మాత్రమే అధికారులు నిర్ధారించారన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ సమావేశం ఏర్పాటు చేసుకుని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మావతమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలస్వామి, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పునః పరిశీలన

**తాడిమర్రి జనవరి 29 (ప్రభాతవార్త)**



పెన్షన్లు పరిశీలిస్తున్న అధికారులు

మండలంలో అనారోగ్య రీత్యా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గత మూడు రోజులుగా వైద్య అధికారుల ఆధ్వర్యంలో పునః పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం చిల్ల కొండయ్య పల్లి, పెద్దకోట్ల చిల్లవారిపల్లె తదితర గ్రామాలలో అనంతపురం మెడికల్ కాలేజీ నుంచి వచ్చిన వైద్యబృందం సభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ చైతన్య పర్యటించి 15 వేల రూపాయలు పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారుల పరిస్థితి వారి ఆరోగ్యానికి సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 15 వేల రూపాయల ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితి మరియు సర్టిఫికెట్లు పరిశీలన చేపట్టడం జరిగిందని అన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రంగారావు తాడిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిత తో పాటు హెల్త్ సూపర్వైజర్ జె రాంకుమార్ హెల్త్ అసిస్టెంట్ జానకిరామ్ ఆయా గ్రామాలకు సంబంధించిన ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రేపు ఉపాధి పనుల పై ప్రజా వేదిక

**కనగానపల్లి జనవరి 29 ప్రభాతవార్త**

రేపు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు 01.04.2023 నుండి 31.03.2024 వరకు ఒక సంవత్సరంకు సంబంధించిన ఉపాధి పనులకు ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఈకార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరుకావాలని ఎంపీడీవో అనిల్ కుమార్ తెలిపారు.

## ఆరు సంవత్సరాల క్రితం అదృశ్యం - కేరళలో ప్రత్యక్షం

**గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త**



వివాహితను పోలీసులు విచారిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని దాసరి కాలనీకి చెందిన లక్ష్మీదేవి అనే వివాహిత ఆరు సంవత్సరాల కిందట అదృశ్యమైన కేసును ఎట్టకేలకు గుత్తి పోలీసులు ఛేదించి కేరళలో ఆమెను కనుగొన్నారు. వివరాలు ఇలా వున్నాయి. స్థానిక దాసరికాలనీకి చెందిన లక్ష్మీదేవి 2019 ఏప్రిల్ 18న అదృశ్యమైందని ఆమె తల్లి లక్ష్మీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఆనంద్ అనే వ్యక్తితో వెళ్లిపోయి వుంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్, ఏఎస్ఐ ఆజాద్, భాస్కర్‌నాయుడు బృందం ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు సాంకేతిక ఆధారాల కారణంగా ఆమె కేరళలో వుంటుందని తెలుసుకుని అక్కడికి వెళ్లారు. అక్కడ ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని పోలీసు వర్గాలు తెలిపాయి.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

**గుత్తి, జనవరి 29 ప్రభాతవార్త**

గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలో వున్న సేవాఘడ్‌లో వెలసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేసేందుకు అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని జిల్లా గిరిజనశాఖ అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం సేవాఘడ్‌లో గుత్తి, గుంతకల్లు మండలాలకు చెందిన వివిధవిభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు సమన్వయంతో భక్తులకు తగు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్‌పి ఆముదాల శ్రీనివాసులు, గుత్తి, గుంతకల్లు సిఐలు వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌కుమార్, తహాశీల్దార్లు దాసరి ఓబులేసు, రమాదేవి, ఆర్టీసి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, ట్రస్ట్ సభ్యులు కేశవనాయక్, అశ్వర్థనాయక్, తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

## నేడు రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు పంపిణీ చేయనున్న మంత్రి పయ్యావుల కేశవ్

### -రాగులపాడు లిఫ్ట్ నుండి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పరిశీలించనున్న మంత్రి

**ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ఉరవకొండలో రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లను పంపిణీ చేయనున్నారని ఏపీఎంఐపీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. బుధవారం ఆయన ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన 330 మంది రైతులకు 80శాతం రాయితీతో డ్రిప్, స్ప్రింక్లర్లను పంపిణీ చేస్తారన్నారు. కాగా మంత్రి ఉరవకొండలో కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్దగల 8వ లిఫ్ట్ వద్ద నుండి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిస్తారని సంబంధిత అధికారులు తెలిపారు.

## న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన..!

### -ఐచర్ ఢీకొట్టడంతో వృద్దురాలు మృతి చెందినా పట్టించుకోలేదని ఆగ్రహం -న్యాయం జరిగేలా చూస్తామని ఆందోళనకారులను నచ్చచెప్పిన సీఐ, ఎస్ఐ



పోలీస్ స్టేషన్ ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి ఆందోళన చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 29 ప్రభాతవార్త**

ఐచర్ వాహనం ఢీకొట్టడంతో మంగళవారం మృతిచెందిన దళిత వృద్ధురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆమె స్వగ్రామమైన చిన్నముష్టూరు చెందిన ఆమె కుటుంబ సభ్యులు, బంధవులు, గ్రామస్థులు బుధవారం ఉరవకొండ పోలీస్ ముందు ఆందోళనకు దిగారు. స్టేషన్‌వద్ద పెద్దసంఖ్యలో చేరుకున్న వారు ప్రధాన రోడ్డుపై బైటాయించి పోలీసులకు



ఆందోళనకారులను నచ్చచెప్పుతున్న సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు

వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఐచర్ యాజమాన్యంకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. రోడ్డు ప్రమాదంలో నిరుపేదరాలైన, దళిత సమాజికవర్గానికి చెందిన వృద్ధురాలు మరణించి ఒకరోజు గడిచిపోయినా ఆ కుటుంబానికి న్యాయం మాత్రం జరుగలేదని ప్రమాదానికి కారణమైన ఐచర్ వాహనం యాజమాని పట్టించుకోకపోయినా పోలీసులు సరిగ్గా స్పందించలేదని మండిపడ్డారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని భీష్మించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించి పోలీస్ స్టేషన్‌వద్ద గంధరగోల పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు ఆందోళనకారులను అతికష్టంమీద నచ్చచెప్పి ఐచర్ యజమానితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇవ్వడంతో వారు ఆందోళన విరమించగా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## జూదరులు అరెస్టు

### 30 వేల రూపాయలు నగదు స్వాధీనం.

**రొద్దం, జనవరి 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోగిర గ్రామ కొండ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలియగానే ఎస్సై నరేంద్ర అక్కడికి వెళ్లీ పేకాటరాయలను పట్టుకునే ప్రయత్నం చేయగా తొమ్మిది మంది అక్కడినుండి పారిపోవడం జరిగింది ఇద్దరిని పట్టుకొని 30 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని వారిపై కేసు నమోదు చేశామన్నారు

## ఏఎన్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థులకు వృత్తి నైపుణ్య ప్రాముఖ్యతపై అవగాహన

### - కరస్పాండెంట్ కెంపుల లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

**గోరంట్ల, జనవరి 29 ప్రభాతవార్త**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఏఎన్‌కె డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత సర్టిఫికెట్ కోర్సుల గురించి తెలియచేస్తూ అలాగే ఆ కోర్సు నేర్చుకోవడం వల్ల విద్యార్థుల అకడమిక్ విద్యాభ్యాసంతో పాటు అదనపు సర్టిఫికెట్‌ను పొందటం ద్వారా ప్రస్తుత పోటీ ప్రపంచంలో జీవనోపాధి కొరకు ముందుకు ఎలా వెళ్లాలనే ఆవశ్యకతను, సర్టిఫికెట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సులో ఎవరైతే డిగ్రీని అభ్యసిస్తున్నారో వారికి ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఫండమెంటల్స్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ రెడీ అనే కోర్సులపై ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. ఈ అవగాహన సదస్సులో ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఎస్‌పిఐఎస్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణ, కళాశాల బోధన సిబ్బంది, సీనియర్ అధ్యాపకులు రమేష్, రామాంజినేయులు, కళాశాల సిబ్బంది, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానం

### ఎక్సైజ్ సీఐ సృజన బాబు

**పెనుకొండ జనవరి 29 ప్రభాతవార్త**

పెనుకొండ రూరల్ పరిధిలో మద్యం దుకాణం కు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎక్సైజ్ సీఐ సృజన బాబు తెలిపారు. ఈడిగ కులస్తులకు రిజర్వ్ చేయబడిన మద్యం దుకాణానికిఫిబ్రవరి నెల 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు రెండు లక్షల రూపాయలు నాన్ రిపెండబుల్ రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు దారులకు జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఫిబ్రవరి నెల 7వ తేదీన వేలంపాట ద్వారా దుకాణాల కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తులను ఆన్ లైన్ అఫ్ లైన్ల ద్వారా అందజేయవచ్చునారు.

05ATP29_05ATP29.qxd 29-01-2025 PM 11:35 Page 1



## పాఠశాలల్లో పురాణ ఇతిహాసాలు బోధించేలా చూడాలి

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పాఠశాలల్లో రోజులో ఒక పిరియడ్ రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి పురాణ ఇతిహాసాలు బోధించేలా చూడాలని బిజెపి శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి బుధవారం శింగనమల ఎమ్మెల్యేన బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోధనల వల్ల పిల్లల్లో మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ధర్మం, అధర్మం తెలిసి పిల్లలు హిందూ ధర్మాన్ని పాటిస్తారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పాఠశాలల్లో పురాతన ఇతిహాసాలు బోధించేలా చూడాలని కోరారు. అలాగే సుబ్బరాయసాగర్ నుండి చెర్లోపల్లి మీదుగా జాజికొండవాగు మీదుగా పుట్లూరు చెరువుకు కాలువ నిర్మాణం చేయాలని ఈ కాలువ నిర్మాణం వల్ల చుట్టూ 20 కిలోమీటర్ల మేర వెళ్లి రావాల్సిన నీరు 5 కిలోమీటర్ల లోపు ప్రయానం చేసి చెరువులోకి చేరుతుందన్నారు. ఈ కాలువ నిర్మాణం వల్ల పుట్లూరు చెరువులకు నీరు చేరడం వల్ల దిగువనున్న అన్ని చెరువులు త్వరగా నీరు నింపవచ్చని ఈ కాలువ నిర్మాణం చేపట్టాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నార్పల మాజీ మండల అధ్యక్షులు కమ్మరి కాశీవిశ్వనాథ్, ఎస్సి మోర్చా మాజీ మండల అధ్యక్షులు అయ్యప్ప, పుట్లూరు మండల అధ్యక్షులు గుర్జరీ సుబ్బరాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, ఎస్సి మోర్చా మాజీ మండల అధ్యక్షులు రామ్మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోడౌన్ నిర్మాణానికి అనుమతి ఎవరిచ్చారు

**- బదిలీపై వెళ్లిన కార్యదర్శి సంతకాలు ఫోర్జరీ ?**

**- నేను అనుమతులు ఇవ్వలేదని బదిలీపై వెళ్లిన కార్యదర్శి ఆరోపణ**



ఎంపిడిఒకు వివరిస్తున్న బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని ఎస్.గూడూరు గ్రామ రెవెన్యూ 47,48,49 సర్వేనెంబర్లలో గాండ్లపాడు పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న గోడౌన్‌కు ఎవరు అనుమతులు ఇచ్చారు ఒకవేళ అనుమతులు ఇచ్చినా బదిలీపై వెళ్లిన పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్ సంతకాలతో అనుమతి పత్రాలు వుండడంతో పలు అనుమానలకు తావిస్తోంది. గతంలో ఎస్.గూడూరు సచివాలయంలో పంచాయతీ సెక్రటరీగా రామ్మోహన్ గత సంవత్సరం అక్టోబర్ 3న బదిలీ కావడం జరిగింది. అయితే డిసెంబర్ 19న చలానా చెల్లించి 27న నిర్మాణానికి సంబంధించి రామ్మోహన్ సంతకాలను ఓ పంచాయతీ కార్యదర్శి ఓ అధికారి ఫోర్జరీ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి బదిలీపై వెళ్లిన సెక్రటరీ రామ్మోహన్ గోడౌన్ నిర్మాణానికి తాను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఇదంతా తనకు తెలియకుండా ఎవరో చేశారని ఎంపిడిఒ అలివేలమ్మకు వ్రాతపూర్వకంగా వివరణ ఇచ్చారు. గోడౌన్ నిర్మాణానికి ఫోర్జరీ సంతకాలు చేసి ఇవ్వడమే కాకుండా వాటి యాజమాన్యంతో ఓ అధికారి భారీగా ముడుపులు తీసుకున్నట్లు సమాచారం.

**అక్రమార్కులపై చర్యలు తీసుకొనేరా :**

బదిలీపై వెళ్లిన పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్ సంతకాలను సైతం ఫోర్జరీ చేసి గోడౌన్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లు సృష్టించిన అక్రమార్కులపై ఉన్నతాధికారులు కొరడా ఝులిపించేందుకు సిద్ధంగా వున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత 5 రోజులు క్రితం మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు పుట్లూరు ఎంపిడిఒ అలివేలమ్మతో ఈ విషయమై చర్చించారు. అధికారులే ఇలాంటి వక్రమార్గాలకు పాల్పడుతుంటే ఎలా అని పలువురు విమర్శిస్తున్నారు.

## అనర్హుల పెన్షన్ ఏరివేతకు పరిశీలన



పెన్షన్‌దారుని వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలో అనర్హుల పెన్షన్లను తొలగించేందుకు ప్రత్యేక వైద్యులు మండలంలోని ఏ.కొండాపురం, కోమటికుంట్ల, పి.చింతలపల్లి, పుట్లూరు. కందికాపుల, చింతకుంట, సూరేపల్లి, గరుగుచింతలపల్లి, గోపరాజుపల్లి, వెంగన్నపల్లి, కొండేపల్లి, ఎస్.గూడూరు. తక్కళ్లపల్లి, మడ్డిపల్లి, వెల్లుట్ల, మడుగుపల్లి, తదితర గ్రామాల్లో నెలకు 15 వేల రూపాయలు తీసుకుంటున్న పెన్షన్‌దారుల ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించారు. మండల వ్యాప్తంగా 35 మందిని వైద్యులు శివకుమార్, స్వర్ణకుమారి, పుట్లూరు వైద్యాధికారులు హిమబిందు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిలి అలివేలమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటనాయుడు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన



హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న సిఐ

తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని కడప రోడ్డులో వున్న ఐశ్వర్య విల్లాస్ వద్ద రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రమాదాల బారి నుండి తప్పించుకోవడానికి హెల్మెట్ తప్పక వాడాలని వాహనదారులకు సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి బయటపడేందుకు అవకాశం వుంటుందని ఆయన తెలియచేశారు.

## నేడు ప్రజాభిప్రాయ సేకరణ సమావేశానికి హాజరుకండి

**- పట్టణ ప్రజలకు జె.సి పిలుపు**

తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజాభిప్రాయసేకరణ సమావేశాన్ని గురువారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పట్టణంలోని పుట్లూరు రోడ్డులో వున్న మున్సిపల్ ఖాళీ స్థలంలో (పాత అలీ కంటి ఆసుపత్రి వున్న స్థలం) ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి పట్టణ ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేయాలని పిలుపునిచ్చారు.

## నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

పెద్దవడుగూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ ముఖ్యకార్యకర్తతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇవ్వాలని ఈ నెల 17న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని దరఖాస్తులు పూర్తి చేసి కలెక్టరేట్ కార్యాలయంలో ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాలను ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి వెంకటరాముడు, సీనియర్ నాయకులు నారాయణ, హుస్సేన్‌పీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, రంగనాయకులు, నారాయణస్వామి, అల్లాబకాష్, శ్రీనివాసులురెడ్డి, ఆదినారాయణ, నాగేంద్ర, రామయ్య, ఓంరామయ్య, ముత్యాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి దేవాలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేయండి

**- లంక దినకర్‌ను కోరిన తాడిపత్రి బిజెపి నాయకులు**



లంక దినకర్‌ను కలిసిన బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో వున్న ప్రసిద్ధి చెందిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణస్వామి దేవాలయాలతో పాటు మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి, పెద్దపప్పూరు మండలంలోని అశ్వత్థంలో వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి దేవాలయాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో చేర్చి ఆయా ఆలయాలను దర్శనీయ ప్రదేశాలుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్‌ను తాడిపత్రి బిజెపి నాయకులు కోరారు. లంక దినకర్ అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా బిజెపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. తాడిపత్రి ప్రాంత యువతీ యువకులకు పర్యాటక రంగం ద్వారా ఉద్యోగి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలను ఎటువంటి వివక్షత లేకుండా విష్పక్షపాతంగా అందరికీ అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఆయనను కోరారు. లంక దినకర్‌ను కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, ఒబిసి మోర్చా రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్, రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గజ్జల పృథ్వీనాథరెడ్డి, బిజెపి చేనేత విభాగం జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, తదితరులు వున్నారు.

## భక్తుల పాలిట కొంగుబంగారం శ్రీఅశ్వత్థనారాయణస్వామి

**-నేటి నుండి మాఘమాసం అశ్వత్థం తిరుణాల ప్రారంభం**



శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

పెద్దపప్పూరు, జనవరి 29 ప్రభాతవార్త

భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచి కోరిన కోర్కెలు తీర్చి కష్టాలను కడతేర్చే దైవంగా మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన శ్రీఅశ్వత్థం క్షేత్రంలో వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వం స్వామి పూజలందుకుంటున్నారు. గురువారం నుండి మాఘమాసం ప్రారంభం కానుంది. మాఘమాసంలో అశ్వత్థం క్షేత్రం భక్తులతో కిటకిటలాడనుంది. మాఘమాసం నాలుగు ఆదివారాలు ఘనంగా తిరుణాల నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 2వతేదీ మొదటి ఆదివారం, 9వతేదీన రెండవ ఆదివారం, 16వతేదీన మూడవ ఆదివారం, 23వతేదీన నాల్గవ ఆదివారంతో ముగియనుంది. ఈ తిరుణాలలో తినుబండారాల దుకాణాలు, రంగుల రాట్నాలతో ఆలయం పరిసరాలు భక్తులతో నిండిపోతుంది. తిరుణాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గురప్ప, అరుణ్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని భారీకేడ్లు ఏర్పాటు చేశారు. ఎండ తాకిడి నుండి భక్తులకు ఇబ్బంది కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తిరుణాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం నాలుగు ఆదివారాలు తాడిపత్రి ఆర్టీసి డిపో వారు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నారు.

## వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్రను కలిసిన కాశీమనోజ్

తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.రవిచంద్రను వైఎస్ఆర్ విద్యార్థి విభాగం తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షులు కాశీమనోజ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్రను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాశీమనోజ్ మాట్లాడుతూ నియోజవర్గాల వ్యాప్తంగా మండల స్థాయి నుండి విద్యార్థి విభాగం కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్, గుంతకల్లు నియోజక వర్గం అధ్యక్షులు సగర నారప్ప, అనంతపురం నగర అధ్యక్షులు కైలాష్, వెంకట్, ఇమ్రాన్, నార్పల సాయియాదవ్, తదితరులు పాల్గొన్నారు.



రవిచంద్రను సత్కరిస్తున్న దృశ్యం

## కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- ఎస్సై మల్లికార్జునరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై మల్లికార్జునరెడ్డి

ఓబుళదేవరచెరువు, జనవరి 29, ప్రభాతవార్త

కొత్త, అనుమానస్పాద వ్యక్తులు పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మల్లికార్జునరెడ్డి ప్రజలను అప్రమత్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని సుందరయ్యకాలనీలో చైన్ స్నాచింగ్, అటెన్షన్ డైవర్షన్ తెఫ్ట్‌లపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ఇటీవల ప్రజలను, దుకాణ యజమానులను ఏమరపాటుకు గరిచేసి బంగారు, నగదు ఇతర విలువైన వస్తువులును దోచుకునే నయా కేటుగాళ్లు తయారయ్యారన్నారు. వస్తువులను కొనుగోలు చేసే వ్యక్తులుగాను మంచి వ్యక్తులుగా నటిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించి అందినకాటికి దోచుకువెళుతున్నారన్నారు. కొత్త వ్యక్తులపై నిఘా ఉంచి అనుమానం కలిగితే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా శివారు ప్రాంతంలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు జాగ్రత్తగా ఉండాలని సిబ్బందితో నోటీసులు అందచేశారు. సీసి కెమరాలు ఏర్పాటు చేసుకుంటే దోపిడీలను అరికట్టేందుకు సులువుగా ఉంటుందని షాపుల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆశ వర్కర్ మృతి

నల్లచెరువు ప్రభాతవార్త, జనవరి 29



గుండెపోటుతో మృతి చెందిన తనకంటి ఉమాదేవి

మండల పరిధిలోని ఎర్రగుంట్ల పల్లికి చెందిన తనకంటి ఉమాదేవి .48. నల్లచెరువు పిహెచ్సి సెంటర్ నందు ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో హఠాత్తుగా సొమ్మసిల్లి పోవడంతో గుండె పోటు రావడంతో అక్కడ కక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే తన గంటి సుజాత శ్రీనివాసులు ఇద్దరు కలిసి ఎర్రగుంట్ల పల్లి నుండి నల్లచెరువు పిహెచ్సి సెంటర్ కు మీటింగ్ ఉందని భార్యాభర్తలు ఇద్దరు ద్విచక్రవాహంలో వచ్చి మీటింగ్ హాలు లో ఉమాదేవి కూర్చోవడంతో ఒక్కసారిగా ఉమాదేవి కుప్ప కూలిపోవడంతో. అది గమనించిన భర్త. తనకంటి .శ్రీనివాసులు అక్కడే ఉన్న వైద్య సిబ్బందికి తెలుపగా. డాక్టర్ కల్పనా రెడ్డి.. ఆమెని బ్రతికించడానికి చాలా ప్రయత్నాలు చేశారు. అయితే అప్పటికే ఆమె మరణించి ఉండటంతో వారి ప్రయత్నం వృధా అయ్యింది. తోటి వైద్య వైద్య సిబ్బంది దిగ్భ్రాంతికి గురి అయ్యామని డాక్టర్ తెలిపారు. ఈమె మండల పరిధిలోని ఎర్రగుంట్ల పల్లి గ్రామంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తోంది. మృతురాలికి ఇద్దరు పిల్లలు భర్త ఉన్నారు. కుటుంబ సభ్యులు తెలిపారు.

## సమాచారహక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం



సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ

తాడిపత్రిటౌన్, జనవరి 29 ప్రభాతవార్త

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ ఎం.ఫజిల్‌బాష సమాచారహక్కు చట్టం-2005పై అవగాహన కల్పించారు. రాష్ట్ర సమాచార కమీషన్ చావలి సునీల్ ఆదేశాల మేరకు ఎంపిడిఒ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సమాచార హక్కు ఉపయోగం, తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వెంకటేష్, ఎంఇఒ నాగరాజు, ఏపిఎం వీరాస్వామి, ఏపిఒ ఆదినారాయణమ్మ, ఏపిఎం మెప్మా తులసి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఇంజనీర్లు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, మండల పరిషత్ సిబ్బంది, ఎన్‌ఆర్‌ఈజిఎస్ సిబ్బంది, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షురాలు, తాడిపత్రి పట్టణ అధ్యక్షురాలు, పట్టణం, రూరల్ మండలంలోని అంగన్‌వాడీటీచర్లు, సచివాలయం సిబ్బంది, మండలంలోని పొదుపు లక్ష్మి సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మా మండలంలో భూ గర్భ డ్రైనేజీ కాలువ లేదు

నంబులపూలకుంట, జనవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పలు వీధుల నుంచి మురికి నీరు, దుస్తులు ఉతికిన మురికినీరు, బాత్రూం మురికి నీరు కుళాయి నీరు బస్టాండ్ ప్రాంతంలో జన సంచారం ఉండే ప్రాంతంలో ఈ మురికి నీరు నిల్వ ఉండడంతో అదే ప్రాంతంలో వాహనాలు రావడం పాదాచారులు ఆ ప్రాంతంలో ఉండాలంటే అనారోగ్యానికి కావాల్సిందే ఇలా అనేక విధ్యాలుగా మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కానీ ఇంత వరకు గత ప్రభుత్వం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఈ మురికి నీటి వసతి గురించి చర్చించినా కూడా లాభం లేని పరిస్థితిగా కనపడుతుంది. గత ప్రభుత్వంలో విడుదలైన వివిధ బడ్జెట్‌లో కొంచెమైనా కేటాయించి భూ గర్భ డ్రైనేజీ కాలువలు నిర్మించినట్లైతే మండల ప్రజలకు సౌకర్యంగా ఉండేది. ఈ ప్రభుత్వం వారు అయినా స్పందించి మండలానికి కేటాయించిన బడ్జెట్‌లో కొద్ది భాగం భూ గర్భ డ్రైనేజీ మురికి కాలనీ ఏర్పాటు చేసినట్లైతే మండల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని వీచించిన సుంకర శ్రీ బాలాజీ

ఈరోజు స్థానిక పామిడి సరస్వతీ విద్యా మందిర్ లో ఏడవ తరగతి చదువుతున్న సుంకర శ్రీ బాలాజీ శ్రీహరికోట నందు గల షార్ నందు ఇస్రో ప్రయోగించిన నూరవ రాకెట్ ప్రయోగ0 ను ప్రత్యక్షంగా వీక్షించడానికి వెళ్లడం జరిగింది. శ్రీహరికోట నందు గల షార్ప్ స్పేస్ కేంద్రంలో ఈరోజు బిఠీలిజు నీ15 ద్వారా కక్షలోకి విజులీ02 నావిగేషన్ శాటిలైట్ ను ఉపగ్రహం పై పంపడం జరిగింది . అనంతపురం లోని ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఇస్రో ప్రయోగించిన ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించిన ప్రత్యేక ఎంట్రీ పాస్ ద్వారా ఈరోజు ఉదయం 6:23 నిమిషాలకు శ్రీహరికోటలోని షార్ నందు ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థి సుంకర శ్రీ బాలాజీ మాట్లాడుతూ బిఠీలిజు 15 రాకెట్ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి షార్ కేంద్రానికి సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందని ఇస్రో నిర్వహించే రాకెట్ ప్రయోగాలను కేవలం టీవీలలో చూసేవాడిని ప్రత్యక్షంగా చూడడం వల్ల ఎంతో అనుభూతి కలిగిందని నాకు ఇక్కడికి వెళ్లడానికి సహకరించిన నా తల్లిదండ్రులు, పాఠశాల గురువులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞత తెలుపుతున్నాను ,భవిష్యత్తులో నేను కూడా భారతరత్న అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో మంచి విద్య అభ్యసించి ఇస్రో నందు శాస్త్రవేత్త కావడానికి శ్రమిస్తానని తెలిపారు.



## వైద్యుడి కిడ్నాప్ కేసులో ఏడుగురి అరెస్ట్



మీడియా ప్రతినిధులకు వివరాలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ డా.శోభారాణి

బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త

నగరంలో సంచలనం రేకెత్తించిన జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుడు డాక్టర్ సునీల్ కిడ్నాప్ కేసుకు సంబంధించి ఎనిమిది మంది నిందితుల్లో ఏడుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.శోభారాణి తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆమె నగరంలోని ఎస్.ఎన్.పేటలో ఈనెల 25వ తేదీన డాక్టర్ సునీల్‌ను కారులో వచ్చిన కిడ్నాపర్ల ముఠా అపహరించి రూ.6 కోట్లు డిమాండ్ చేసిన విషయం విధితమే. దీనిపై పోలీసులు రంగంలోకి దిగి జిల్లావ్యాప్తంగా నాకాబందీతో తనిఖీలు చేపట్టడంతో అదేరోజు సాయంత్రం కురుగోడు తాలూకా సోమసముద్ర గ్రామం వద్ద డా.సునీల్‌ను దుండగులు విడిచిపెట్టి పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న బళ్లారి గాంధీనగర్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కిడ్నాప్ ఘటనలో నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేయడంలో పోలీసులు సఫలీకృతులైనట్లు తెలిపారు. ఏడు మందిని అరెస్టు చేసినట్లు, మరొక నిందితుడికై గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిందితుల నుంచి కిడ్నాప్‌కు ఉపయోగించిన వాహనాలు, మొబైల్ ఫోన్‌లు, ఇతర వస్తువులను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపిన ఎస్పీ, ఈ కేసుకు సంబంధించి బుధవారంనాడు సీఐ ఎం.ఎన్.సింధూర పోలీసు బృందం కలిసి నిందితుల్లో ఒకడైన ఎస్.శ్రీకాంత్‌ను విచారణ నిమిత్తం అపహరణకు ఉపయోగించిన వస్తువులను స్వాధీన పరుచుకునే సందర్భంలో నిందితుడు గాంధీనగర్ స్టేషన్ కానిస్టేబుల్ కాళింగప్పపై దాడి చేసి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు, ఆత్మరక్షణకై సీఐ సింధూర, నిందితుడు శ్రీకాంత్ కాలిపై తప్పించుకుపోకుండా తన రివాల్వర్‌తో కాల్పులు జరిపినట్లు, గాయపడిన నిందితుడు శ్రీకాంత్‌ను బళ్లారి ట్రామాకేర్ ఆసుపత్రిలో చికిత్సకై చేర్చినట్లు ఎస్పీ శోభారాణి తెలిపారు. నిందితుల్ని పట్టుకోవడంలో శ్రమించిన పోలీసు సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు ఎస్పీ చెప్పారు. పట్టుబడిన నిందితుల్లో బళ్లారికి చెందిన ఎస్.శ్రీకాంత్, వై.భోజరాజు, ఎస్.రాకేష్, బిసిలహళ్లి సాయి, కె.తరుణ్‌కుమార్, ఉమేష్‌యాదవ్, కె.పురుషోత్తంలను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు వివరించారు.

## అంబేద్కర్ దేశానికి నాయకుడు..

**- అంబేద్కర్‌ను ఎన్నో సార్లు అవమానించింది కాంగ్రెస్**

**- 20 సూత్రాల కమిటీ చైర్మెన్ లంకా దినకర్.**

అనంతపురం రూరల్, జనవరి 29 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న లంక దినాకర్, కొనకొండ్ల రాజేష్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి నాయకుడని ఆయనను కాంగ్రెస్ ఎన్నో సార్లు అవమానించిందని 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినాకర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యాలయంలో సంవిధాన్ గౌరవ దివాస్ హాల్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20 సూత్రాల కమిటీ చైర్మెన్ శ్రీ లంకా దినకర్, మాజీ జిల్లా అధ్యక్షులు సంధి శ్రీనివాసులు , కాపు రామచంద్రారెడ్డి ,అంకాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధ్బంగా లంకా దినకర్ మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని అంబేద్కర్ ని ఎన్నో సార్లు అవమాన పరిచినారు, సాక్షాత్తు అంబేద్కర్ ఎన్నికల్లో నిలబడితే ఆ నాడు అతి ఘోరాది గోరంగా అవమానపరిచి ఓటమి పాలు చేశారని, ఈరోజు వారు రాజ్యాంగ పుస్తకాన్ని చేతులో పెట్టుకొని అంబేద్కర్ మీద కపట ప్రేమ చూపిస్తున్నారు, వారి అబద్దాల కూటల్లోకి ప్రజలు పడుకోకుండా బిజెపి కార్యకర్తలు అంబేద్కర్ గురించి ప్రజలకు తెలియజేయాలని వారు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నటువంటి పథకాలు అన్ని వచ్చేలా, నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య,దుదుకుంట వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేంద్ర, ఇలియాజ్, మంజుల వెంకటేష్,ఆనంతకుమారి, దామోదర్, నాగరాజు మండల అధ్యక్షులు అంజి నాయిక్, రాజేష్, చిరంజీవి, పవన్ దర్శన్, అయ్యన్న, మల్లిక, మల్లీశ్వరి, జయలక్ష్మి తదితరాలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి అనిల్‌నాయుడు ఎన్నిక

బళ్లారి, జనవరి29, ప్రభాతవార్త



బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అనిల్‌నాయుడిని అభినందిస్తున్న గాలి జనార్ధన్‌రెడ్డి

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అనిల్ కుమార్ రెండోసారి ఎంపికయ్యారు. నగరం లోని జిల్లా బీజేపీ కార్యాలయంలో విధాన పరిషత్ మాజీ సభ్యుడు అరుణ్‌షాపూర్ చే జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అనిల్‌కుమార్ నాయుడిని అధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ సందర్భంలో గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు డా.ఎస్.జే.వి. మహిపాల్, జి.విరూపాక్షగౌడ, ఎర్రంగళి తిమ్మారెడ్డి, గోనాళ్ మురహరగౌడ, కె.ఎస్. దివాకర్,డా.బి.కె.సుందర్,కె.ఆర్.మధుకుమార్, కె.ఆర్.మల్లేష్ పాల్గొన్నారు.

## చిరుత దాడిలో ఆవు మృతి

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 29 ప్రభాతవార్త



చిరుత దాడిలో మృతి చెందిన ఆవు

మండల పరిధిలోని లోని చాపిరి గ్రామం రైతు హరికృష్ణ కు చెందిన ఆవు చిరుత దాడిలో మృతి చెందింది. రైతు హరికృష్ణ మాట్లాడుతూ బుధవారం ఉదయం ఆవు మేత మేయడానికి పొలంలో వదులి పొలం పనులు చేస్తుండగా చిరుత ఆవుపై దాడి చేయడంతో ఆవు మరణించిందని తెలిపారు, అనంతరం రైతులు మాట్లాడుతూ రైతులు పొలం పనులకు వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు, ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి , ప్రజలు వాపోయారు ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు నిద్రమాత్తు వీడి చిరుత బోన్లు ఏర్పాటు చేసి చిరుతను బంధించాలని చాపిరి గ్రామ ప్రజలు వాపోయారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

పుట్లూరు, జనవరి 29 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట-కడవకల్లు మార్గమధ్యంలో ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీ కొన్న సంఘటనలో చింతకుంట గ్రామానికి చెందిన జె.డి మల్లయ్య అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుండడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ ఆచూకి లభ్యం కాలేదు.

